భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

21, ఆగస్టు 2026, శుక్రవారం
భారత్ సమాచార్

# రవితేజను ఇలాంటి పాత్రలో ఎప్పుడూ చూడలేదు!




**భారత్ సమాచార్, సినిమా:** తెలుగు సినిమా ప్రేక్షకులకు మాస్ మహారాజా రవితేజ అంటే ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ గుర్తొస్తాయి. తనదైన స్టైల్‌తో ఎన్నో సినిమాల్లో ప్రేక్షకులను అలరించిన రవితేజ ఇప్పుడు ‘ఇరుముడి’తో మరో విభిన్నమైన కథను తీసుకొస్తున్నారు. ఈసారి యాక్షన్, కామెడీకి మాత్రమే పరిమితం కాకుండా కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, ఆధ్యాత్మిక అంశాలను కలిపిన కథలో కనిపించబోతున్నారని తెలుస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన రావడంతో అంచనాలు మరింత పెరిగాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్నారు. ఆగస్టు 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

© 2026 Bharath Samachar